చిన్నకథ

ఒకనాటి ఆదివారం, సాయం సమయం నేనూ, నా మిత్రుడు "రాధ" మేడపైప్రక్క బాట మీదుగా పల్లగాలి సేవిస్తూ పోతున్నాం. సాంధ్యతారకలు ప్రపంచమంతా అలముకొని, తమ నీరెండల కాంతితో ప్రకృతికి మెరుగులు దిద్దుతున్నవి. ఆ సమయంలో మహమ్మదీయ "దర్గా"లోనుండి సన్నగా నమాజు వినిపిస్తూంది. దర్గా మీది "పచ్చని బావుటా" సూర్యుని సింధూర కాంతిలో మెరుగు పెట్టబడి నిగనిగ లాడుతూ, రెపరెప లాడుతూంది. పతాకంమీద ఒక మూలలో తారా శశాంకులు దొంగ చాటుగా ముచ్చట లాడుతున్నారు. ఆ పతాకాన్ని చూస్తూ ఉంటే సూర్యునితో పోటీ పడదామని కన్నుగీటే నిదియనాటి చంద్రుడు రోహిణీ తారతో అవతరించాడా ? అనిపిస్తున్నది.

ఆ వసీరును దాటి మా మిత్రత్రయం వాలుగైదడుగులు ముందుకు సాగి, రోడ్డు వదలి ప్రక్కబాట వెంట నడుస్తూ ఉన్నాం. బాట కిరు ప్రక్కలా దీపపు యెరిగి, విరిసిన దిరిసెన చెట్లు, కాపలా కాస్తున్న సైనికుల్లా గా బారులు తీర్చి, నిటారుగా నిలబడి ఉన్నాయి. ఎర్రగా వికసించిన దిరిసెన పూలు "మా పరాగ ధూళితోనే ప్రకృతంతా అరుణమైపోయింది సుమా!" అని మమ్మల్ని హెచ్చరిస్తున్నాయి. బాట ప్రక్క పొలాల్లో ప్రౌఢు గ్రుంకేవరకు నవిచేసిన రైతులు తమ నాగళ్లను భుజాలపై విడుకొని, చేతి ములు గర్రలతో "ఎడ్ల" నదిలిస్తూ యిలు కేరుతున్నారు. ఇంతలో మెల్లగా మంద్ర స్వరంలో పాలుంచే పిల్లన గ్రోవి స్వరాలు వినిపించాయి. దారి పొడుగునా అంతర్జాతీయ రాజకీయాల్లో "బిగ్ అధికార ప్రాబల్య శూన్యత సిద్ధాంతాన్ని" గురించి అనర్గళంగా నేను వన్నా, వినకపోయినా ఉపన్యాసాన్ని దంచే మా "రాధా" ఏదో అవ్యక్త శక్తి మంత్రించినట్లుగా ఉన్న పాటున ఆగిపోయి , కొన్ని క్షణాలపాటు మౌనం వహించాడు. దారి పొడుగునా ఎంత ప్రతిమాలినా ఆగని మా "వనపిట్ట వాగుడు ' రెండు పిల్లన గ్రోవి అవవ్వరాలకే ఆగిపోయిందేమో? అని విస్తుపోయి, ముందు వైపుకు దృష్టి పారించా. దూరంగా, మా కభిముఖంగా వచ్చే అలమంద దొకటి పొడ గట్టింది. మా "రాధా" దృష్టి అంతా ఆ "అలమంద" వేపే ఉంది.

"మీ రా! బ్రదర్! నీ వోటికి తాళం పడింది" అని అందామనుకొని, మళ్లీ వాడ్ని, కదిపితే యే జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలతో నన్ను ఉక్కిరి బిక్కిరి చేస్తాడేమోనని— "ఈ అలమంద పుణ్యాన్నైనా బ్రతికినురా బాబూ!" అనుకుంటూ నిత్యలంగా ముందుకు అడుగులు వేస్తున్నా. వాడు ఉన్నట్లుండి ఒక పొదిగా నా భుజాలు రెండూ పట్టుకొని ఒక్క కుదుపు కుదిపి "అరే ఏతీ! ఆ అవును చూశావా?" అని అన్నాడు. అంత మందలో మా వాడు యే అవును ఉద్దేశించి అన్నాడో తెలియక బిక్క మొహంతో వాడివేపు చూసి "ఏ అవునురా" అని అడిగా. వాడు నా తెలివి తక్కువతనానికి "వడ్డించాల్సిన నాలుగూ పట్టించి ఆ అవును గురించిన వివరాలు వర్ణించి వేలితో అటువైపు చూపాడు.

నాకు చూపిన వేపుగా చూశా. ఆ మందలో అన్నింటి కంటె వెనుకగా తెల్లని మచ్చలు గల్గిన నల్లని అవు భారంగా అడుగు లేస్తూ వడవటేక నడుస్తూ ఉంది. దాన్ని అంటి పెట్టుకొని ఆరేడేండ్ల ఈడుగల బాలుడు చిన్న గోచిని మాత్రమే పెట్టుకొని, అప్పుడప్పుడూ చేతిలో ఉన్న పిల్లన గ్రోవిని ఊదుతూ తిన్నగా నడుస్తున్నాడు. మా వాడు విపరించిన అవు అదే అయి ఉంటుందని నిశ్చయించుకున్నా! "ఆ అవును యిట్టే కనుగొన్నా చూశావా నా తెలివి తేటలు!" అన్నట్లు మా వాడి వైపు చూసి, యేదో అసాధారణ

శ్రీ
గుఱ్ఱం కొండ తిరుపతిరావు

విషయాన్ని కనుగొన్న "డిటెక్టివ్"లా పోజు పెట్టి, ఘాటుగా ఒక్క సిగరెట్టు దమ్ములాగి ఒక్క చిరునవ్వు నవ్వాను.

మా వాడు యిదేమీ పట్టనట్లు ఆ అవునేపే చూస్తూ బాధగా నిట్టూర్చాడు. ఆ నిట్టూర్పు వెనుక యేదో "కుంభకోణం" ఉండి ఉండాలనుకొని నాణ్ణి పుచ్చిచూచా. ప్రశ్న విపిపించుకోందానే "మా వాడు" నీకు సీతమ్మ కథ తెలుసా ? అని అన్నాడు. నేను పరిహాసంగా "ఎవరు? మన గదికి ప్రక్క యింటి సీతమ్మ కథనే? అదయితే పూర్వా పరాలతో సహా క్షుణ్ణంగా తెలుసు" అని అన్నా! "మన గది ప్రక్క ఆమె కథ గాదురా బాబూ! నా కథే" అని అన్నాడు. నేను మా వాణ్ణి మరికొంచెం ఉడికించాలనే ఉద్దేశ్యంతో "అయితే యింతకు నాకు తెలియకుండానే మజ్జాన్నైపోయావన్న మాట! ఎవ రా సీత? ఏ మా కథ? చెప్పుము సోదరా! శ్రద్ధ సక్తుండనై వినెదం గలవాడ"నని వాడి రెండు భుజాల

"సీతమ్మతల్లి"

మీద చేతులు మోపి గట్టిగా నొక్కా! నా రెండు చేతులను దూరంగా నెట్టి పారేస్తూ "నీ పరిహాసాలతో నన్ను చంపక నే చెప్పే దేదో పాంతం వినరా బాబూ నీకు పుణ్యం ముంటుంది" అని "ఈ రోజు ఆదివారం గదూ" అని అడిగాడు. ఇక వాడ్ని విసిగించడం యిష్టం లేక "అనే అంటారు" అని ముక్తసరిగా చెప్పా. రాధా కథ ప్రారంభించాడు.

"అవును! నాకు బాగా జ్ఞాపకం! ఆ రోజు ఆదివారమే. సరిగ్గా పదేళ్ల క్రితం యిదే అదివారం నా జీవిత గమనాన్నే మార్చింది అని చెపుతూ ఉంటే వాడి కంఠ మెందుకో రుద్ధమైంది. కండ్లలోనుండి జల జలమని అశ్రుకణాలు రాలాయి. జేబు రుమాలుతో కండ్లు తుడుచుకుంటూ చెపుతున్నాడు.

"పదేళ్ల క్రితం నాకు యెనిమిదో ఎళ్లంటాయి. అప్పుడు నేనూ ఈ పిలుల కాపరులాగ్గే ప్రొద్దున్నే చద్ది త్రాగి, మధ్యాహ్నానికి పిపుల చద్దిమూటతో, చేత పిల్లన గ్రోవితో పశువులను నుపడానికి "పిడు"కు వెళ్లేవాణ్ని. ఆ పీటిలో ఎత్తైన "కోటబండ"; దానికి కొద్ది దూరంలోనే "జీలుగు చెట్టు"; ఆ చెట్టు క్రిందనే ఉన్న "పుట్ట"—ఆ పుట్టకు ఉత్తర భాగంలో ఉన్న 'వంక' ఆ వంక నానుకుని ప్రవహించే—"కొండవాగు" నాకు సంతోషాన్ని కలిగించేవి. సాయంత్రం వరకు ఆ నల్లమల అడవిలో ప్రకృతితో ఆటలాడుకొని, సాయంత్రానికి మందతో యిల్లు చేరేవాణ్ని. నా మందలో తెల్లని మచ్చలు గల్గిన ఒకే ఒక నల్లని ఆ వుండేది. ఆ రోజుల్లో నాకు రెండే రెండు నేస్తాలు. అందులో ఒకటి నల్లావు. దాన్నే "సీతమ్మ"ని పిలుస్తూ ఉండే వాళ్లం. రెండోది నా పెంపుడు కుక్కపిల్ల "పులి".

నేను ఆరు నెలల పసికూనప్పుడే నా తల్లి గతించింది. అప్పటినుండి-ఆ నల్లావు పాలు త్రాగే జీవించాను. అందుకనే ఆ అవంటే నాకు ప్రాణం; భక్తి కూడాను. దాన్ని నేను తల్లితో సమంగా ప్రేమించేవాణ్ని. నాకు తల్లి లేనందువల్ల దాన్నే తల్లిగా భావించేవాణ్ని. ఎప్పుడూ ఆ అడవిలో అది మేస్తున్నంత సేపూ దాన్ని అంటి పెట్టుకునే తిరిగేవాణ్ని. అదిగూడ "నీ భావం నాకు తెలుసులే!" అన్నట్టు, కన్నబిడ్డను ముద్దిడుకునే "మాతృశ్రీ" లాగ అన్యాజ ప్రేమతో నా "పసి మేనును" నాకు తుండేది.

* * * *

ఆ రోజు ఆదివారం. ప్రొద్దు పొడవక ముందే నిద్రలేచా! ఆ రోజు యిల్లంతా కళ కళలాడుతోంది. గోడలకు వెల్ల వేశారు. తెల్లటి గోడలమీద ఎర్రటి మట్టితో నిలువు పట్టీలు తీర్చారు. ఇంటిముందు పందిరి వేశారు. చేవేదారులు, మామిడాకులతో కట్టిన తోరణాలు, ఇంటి గుమ్మాలకు, పందిరికి అలంకరించారు. ఆ పందిరిని చూస్తూ ఉంటే మా అవ్వ జెప్పే కథల్లోని, రాజకుమారుల పెండ్లిళ్లలో వేసే "బూదేవంత అరుగూ, ఆకాశమంత పందిరి" గుర్తుకొచ్చాయి.

ఆ పందిరిలో నిలబడి నింగికేసి తొంగిచూచా. ఆకాశం విరిసిన పాలలా ఉంది. పుక్కిట పురుగుపరుగున ఇంట్లోకి పరుగెత్తా. అప్పుడే అవ్వ చల్ల చెయ్యడానికి ఉంది. నన్నుచూసి నెరుగుమాడి మీద వంటపీటి నా నోట్లో దురిమింది. తర్వాత గడ్డ పెరుగుతో పచ్చడన్నం కలిపి నున్నగా తినిపించింది. తలదువి బడేసూ ఉంటే "అవ్వా! మనింటి ముందు పందిరేశా రెందుకే!" అని అడిగా— అప్పుడు చెప్పింది అవ్వ. తనకు మరో అవ్వ రాబోతూందని, "గొడ్డు సీట్టో దోలి తేగ తలిగిన! తలకు సిళ్లుపోసి కొత్తగుడ్డ లేత్తా నంది అవ్వ.

తప్పుగా నుంటకు తోలుకొని "కోట బండ పీరు"కు బయలుదేరా! వటిసల పీటలో పోలి లుగుటకి పుట్టిదనమనుకున్నా! కాని నా కెల్లకో యుంటకి తలిగిరాలుడ్డ పుట్టుగా! అప్పుడు "కోట బండెక్కి పీరంతా పరిదు కాగ! దూరంగా జెరుగుమీద మూర్తున్న "పెద్ద సమల జలు" కొండలు నమిలిలు,— పెద్ద గుహలుగల మా వూరంతా అగుపడుతూ ఉన్నవి. రాత్రి నుండి కురుసిన వర్షపు జాడలు, చెలుపు లుగా పల్లంలో పారుతున్నా మామిడి ఆకుల "గుడ్డపాలు" మెరుగు. "ఇగ" మీ అవ్వ సల్లబడా ఉంటే మా! ఆ అవ్వ సల్లబడితే పెద్ద కలగు పనుకు వెళ్లకోని, నా వైపు పరిదిమూసి, "ఇదే రాత్రి అయి ఉంటే పీ లేదిగా ఉంది. చేసేదేమీ తక్కు, యిలవి బుట్ట "ఏవ్వా? నల్లా! ఇప్పు రోజులు పట్టు ఉంట్నుపోవ్ కార్యమల్లి ప్రవేశించాడు.

సంగతి తేల్చి ఉందును" అంటూ గట్టిగా ఘర్జిల్లింది. బండదిగి ఆవులదగ్గరకు చేరా..

పశువులన్నీ దూరదూరంగా విడిపోయి, — పచ్చగా బలిసిన "నేంద్ర" గడ్డిని మనను దీరా మేస్తున్నవయ్. పీటన్నిటికీ దూరంగా, నిండు చూలాలు "సీతమ్మ" పుట్టకు దిగువ భాగంలో మేస్తూ ఉంది. నేను తిన్నగా "పాలికచెట్టు" దగ్గరకు చేరి కాయ లేరుకుని, సీతమ్మ దగ్గరకు వచ్చా! అది మేస్తూ భారంగా అడుగు లేస్తూ ముందుకు సాగిపోతూ ఉంటే, దాని నంటి పెట్టుకునే నేను గూడ కొంత దూరం వెళ్లి పుట్ట దాపునే కూర్చొని, పిల్లన గ్రోవి తీసి ఊదటం పాగించా! ఒక్కసారి అన్నిటినీ మూసి, వెనుదిరిగి యింటికి పోదామనుకున్నా!

అంతలోనే ఎక్కడో ఆకాశంలో "చేటంత" మబ్బుపేసి జల్లు ప్రారంభించింది. ఒక వేపు నుండి ఎండకాస్తూ, ఇంకొక వైపునుండి— జల్లు పడుతూంటే, చేరొక వైపున వింత రంగుల్లో ఇంద్ర ధనుస్సు దర్శనించింది. ఇంతలోనే జల్లుకు లోటు ఒక్క టొక్కటిగా పడగండ్లు పడటం ప్రారంభించాయి. నేను వాటిని ఒక్కొక్కటిగా యేరుకుని, కొన్నిటిని నోట్లో వేసుకుంటూ,, మరి కొన్నిటిని అల్లానే నీరయేదాక అరచేతిలో ఉంచు కొంటూంటే నోరూ—చెయ్యీ "తిమ్మిరి" యెక్కినట్లు, మనసు కొకవిధమైన "ఉల్లాసం" కలిగింది. ఆ సంతోషంలో పిల్లన గ్రోవిని మరింత బిగ్గరగా ఊదుతూ, గంతులు వేయడం ప్రారంభించా.

కాని మంచునీరు అవిరైనట్లుగానే నా సంతోషం కొద్దిసేపట్లోనే అంతరించింది.— అంతవరకు నున్నదిగా పడుతున్న వడగండ్ల పరిమాణం పెద్దదిగా మారింది. అందులో ఒకటి సూటిగా నెత్తిమీద పడటంతో నా తల బొప్పి కట్టింది. బాధతో ఒక మూల్గు మూల్గి తల తడువుకున్నా. మరికొద్దిసేపటికి జల్లు వానగా మారి, ఉధృతంగా కురియసాగింది.— పీటికి "గాలి" కూడ తోడై, చెట్లన్నింటిని కూకటి వ్రేళ్లతో సహా పెల్లగించ డానికి ప్రయత్నం చేస్తూ ఉంది. పుట్టమీద ఉన్న ఎండిపోయిన "శెంకు" ఫెళఫెళ మని ధ్వని చేస్తూ నేల కొరిగింది. మెదలు వంచి, తోకలు పైకెత్తి, పశువులన్నీ వాటి యిష్టం వచ్చిన తీరుగా పరుగెత్తడం ప్రారంభించాయి. నా ప్రాణాధికమైన "నల్లావు సీతమ్మ" గూడ ప్రాణ భయంలో నన్ను విడిచి పరుగెత్తింది— ప్రశాంతమైన ప్రకృతిలో పెనుతుఫాను ప్రారంభించిందేమో" అని విస్తుపోయాను. నాకు దిక్కు తెలియక "ఉక్కిరిబిక్కిరౌతున్నా!" అవ్వాదిన రహితంగా ఉన్న నా శరీరం తడిసి చలిగాలికి వివశతంగా "ఒణకడం" ప్రారంభించింది. నా అవయవాలన్నీ స్వాధీనం తప్పి—"కొంగర్లు" పోతున్నవ్! అప్ప యింటి దగ్గర తలంటి పోసి క్రొత్త బట్టలు తొడుగుతానన్న మాట గుర్తుకొచ్చి కండ్లవిండా నీళ్లు తిరిగాయి.

చలిబారినుండి తరిలాన్ని రక్షించుకొనడానికి ఒత్తుగా నెరిగిన కలనే పొదలో కప్పబడి పున్న కోటబండ నాశ్రయించా. నా కంటే ముందుగానే ఆ బండను ఆశ్రయించి ఉన్నాయి నక్కలు. వెంటనే "సిలుగు రాళ్లు" అందుకొని, బకదాని వెంట పడగా, ఆ సందిలోనుండా తాటి మీదకు పరిగెడినవ్! పాపం! అవి నక్కలంగా సంబ్రమ ఇబ్బందిగా, మబ్బు జమ్మూ, ఆ పుట్టాన్ని సరుగుగా సరిగా దూరంగా పారిపోయినవ్! ఆ తరువాతనే త్రప్పు కొన్ని చెప్పిన గోలుబ్బ మేం ఆక్రమించి విశ్రాంతి తీసుకున్నా...

ఆ విధంగా నేనా గోతుల్లో ఎంతసేపు విశ్రాంతి తీసుకొన్నానో నాకు తెలియదు. బయటికి వచ్చి చూడేప్పటికి తుఫాను వెనుకకు తగ్గింది. ఇంకా మబ్బులు చిరు, చిరు మని రాల్లా పడ్డతేస్తున్నాయి. పంటలోని నాను చిన్నతనగ "ప్రకృతి కోపం. మరుగు సరిగారిందే యుంటాయి కాబోలు! కోటబండ మీద నుండి చూస్తే పరిసరాలు చక్కగా కనిపిస్తాయి. సాయంత్రం సమయం కావడం వల్ల ఇంటికి చేరి పోదామనుకున్నా! కాని, కాలు పెట్టగానే "కిర్రు" మని పిలిచింది. "ఇగ నువ్వు కాలు పెట్టకు! పిల్లా! నువ్వు పుట్టగానే నీ తల్లి పోయింది. నువ్వు పుట్టగానే నాకు, ఎంత ఉన్నా పిలిచి! నువ్వు పరిగెం తాన్నా!

ప్రక్క ప్రక్కలోలోలు. నువ్వుగా ప్రాణ పిలుపు వల్ల నువ్వుగా! పరుగులో నీకు పిలుపు పెద్ద కలగు పనుకు వెళ్లకోని, నా వైపు పిలుపు పరిగెడుతున్నాయి. కుడ్డాడు పరిగెడు పిలుపు తిరిగి పరిగెడుతూ, "ఇదే రాత్రి అయి ఉంటే పీ లేదిగా ఉంది. చేసేదేమీ తక్కు, యిలవి బుట్ట "ఏవ్వా? నల్లా! ఇప్పు రోజులు పట్టు ఉంట్నుపోవ్ కార్యమల్లి ప్రవేశించాడు.

"ఇంత ప్రొద్దెక్కినా నిద్ర లేవకుండా కుంభకర్ణుడిలా పడుకుని ఉన్నావు చెడినవ్!" అనే మా నాన్న మాటలకు నా మనగత నిద్ర మాయమైంది. నా కళ్లు తెరిచి పోయింది. "అయ్యా! నిన్నవ్!" అని అంటూ బద్ధకంగా నిద్రలేచి, కళ్లు నులుపుకుంటూ బయటికి వచ్చా—

"బయట జాలా బలంగా ఉన్నట్టుంది! కొద్ది సేపటికి ఇంటి ముందట ప్రత్యక్షమయ్యారు. చేపుడి చేరుతో అందరూ నా తల నున్నగా చేయడం జూచుకున్నారు. నేను పసేమిరా బట్టుబోలా! అప్పుడు వచ్చి "మరో అమ్మ వచ్చే ముందు నీ తల చేయడే కివ్వాలి" అంది...మరో అమ్మ వస్తే నాతల బోడి యెయ్యాలా! ఇక రేపటినుండి తోటి పిల్లలంతా "బోడిగుండూ— బొప్పిసిగండూ— కాకి లొస్తయ్ కనిపెట్టి ఉండూ" అంటూ గేలిచేస్తే తలా ఒక్క మొట్టికాయ వెయ్యరూ!.... "నా తల వెంట్రుకలను యివ్వనూ యివ్వను- నాకు మరో అమ్మ వద్దనూ వద్దు" అంటూ పోరు ప్రారంభించా—నన్ను ఇద్దరు మనుష్యులుబలంగా పట్టుకొని మంగని ముందుకూర్చోబెట్టారు. ఆడుమొల్లలూ, మిత్రులూ తులిచిన నా తెగబారెడు జడమీద మంగని కత్తి ఉంచగానే ప్రాణంపోయే పక్షిలా విలవిలలాడాను; పలవలా ఏడ్చాను. కాని అప్పటికే నా జడ నా ముందు సాక్షాత్కరించింది. తర్వాత తలంటి పోసి క్రొత్త బట్టలు తొడిగారు. ఒక వైపున దుఃఖం పొర్లుకొస్తున్నా గూడా నేను నా చేస్తం పులితో అడుకోదాని కెళ్లా!

ఆవును వెడకదానికి మనుష్యులను పంపారు. వారింకా ఇంటికి చేరి యే వార్తా చెప్పలేదు.అప్పుడే అందరూ పిన్నిగారి ఊరికి ప్రయాణమయ్యారు. నేను అక్కడే ఉంటే "అల్లరి ఆటకాయ వెధవై, ఎందుకు పనికిరాకుండా పోతా" డనే ఉద్దేశ్యంతో నన్ను మా పిన్నిగారి యింట్లోనే ఉంచి చదివించాలనుకున్నారు.

అందరూ సిద్ధమై కారు యెక్కుతున్నారు. నన్ను వారితోపాటే అందరికంటే ముందుగానే కా రెక్కించారు. నేను కా రెక్కుతుంటే "నేనూ నీతోపాటే వస్తా నన్నట్లుగా "పులి" "భాభా" మంటూ కారుచుట్టూ ప్రదక్షిణం చేయసాగింది. నాకు దాన్ని వదలిపెట్టి ప్రయాణంచేయ బుద్ధి పుట్టలా! "దాన్ని గూడ మనతోపాటే తీసుకెళ్లా మని", పిల్లుల్లాల్చి పెద్దమనిషిని(మాబాబాయిని) అడిగాను. కాని అతడు "ఛీ వెధవ కుక్క" అని దాన్ని తన చేతి కర్రతో కొట్టాడు. ఆ దెబ్బతో అది "కుయ్, కుయ్" మంటూ వేదన మిశ్రితమైన స్వరంతో నాకు వీడ్కోలిచ్చి, దూరంగా వెళ్లి, కారువైపే చూస్తూ నిలుచుంది. ఆ నిమిషంలో ఆ పెద్దమనిషి వన్నే కొట్టాడా అన్నట్లు బాధపడ్డా!

కారు కదలింది! కాని నా ప్రియమిత్రుని బాధపూరిత కంఠనాదం వాయుతరంగాల్లో కలిసి, నన్ను వెంబడిస్తూ, నాకు వినిపిస్తూనే ఉంది.... "పీ! విచ్ఛిన్నకాలం నిజమైన మిత్రుడని భ్రమించాను! కాని ఈ రోజున ద్రోహంచేసి వెడతావా? సీతమ్మను యేం చేశావు?—చిన్నవనే నీ చేతులారా అడవిలో వదలి వచ్చానే కిరాతకుడా!" అంటూ "పులి నన్ను నిందిస్తున్నట్లువినిపించింది—నేను నా మిత్రులను—అందులో పోరులేని మూగ జీవాలను వదలి వెళ్లడం నిజంగానే ద్రోహమనుకున్నాను. వాటితోపాటు కలిసి మెలిసి జీవితాంతం జీవించాలనుకున్నాను. అనుకున్నదే తడవుగా కారును ఆపమని గట్టిగా కేక పెట్టాను. అయినా అది ఆగలేదు. నేనా క్షణంలో అవ్యక్తంత్రాడ్డెనట్లు, నన్నెవరో బాపిన సంకెళ్లతో బంధించి, స్వేచ్ఛా ప్రపంచంనుండి దూరంచేస్తున్నట్లు విలపించా!

మధ్య దారిలో ఉదయగిరి రంగనాయకస్వామి ఆలయ శిల్పాలను, రాయలనాటి కోట బురుజులను చూస్తూ, ఆ నాటి వైభవాన్ని మా బాబాయి వివరిస్తూంటే నా హృదయం సంతోషంతో గంతులేసింది. ఇంత సంతోషంగా ఉన్నప్పటికీ "సీతమ్మను, పులిని" గూర్చిన బాధ హృదయంలో యేదో ఒక మూల మెదలుతూనే ఉంది. మనస్సులో జోళ పెడుతూనే వుంది. దారిలో ఎన్నో వింతలనూ, విశేషాలనూ చూస్తూ, తెలిసికొంటూ గమ్యస్థానం చేరాను .

* * * *

"నల్లమల అడవులూ, కోట బండ పీరమ్మా, అంకమ్మ, మరిడమ్మ జాతర్లు తప్పితే యేమీ యెరుగని నేను ఒక వరిక్రొత్త ప్రపంచంలో ప్రవేశించా. ఈ ప్రపంచంలో ప్రతి వస్తువూ నాకు క్రొత్తదిగానే కనిపించింది !

"టీ పార్టీలూ, డిన్నర్లూ, పిక్నిక్‌లూ, ఎక్స్‌కర్షన్లూ, జన్మదినోత్సవాలు, షష్టిపూర్తుత్సవాలూ.....ఇంకా యేమేమో! నా కన్నీ అగమ్యగోచరంగా, అయోమయంగా ఉన్నయ్. కాని క్రమేణా అన్నింటికీ అలవాటుపడ్డా! తర్వాత నాకు అక్షరాభ్యాసం చేయించారు! క్రమంగా ఒక్కొక్క మెట్టే ఎక్కుతూ, ఈనాటికి ఈ కాలేజీలో ప్రవేశించా!" అంటూ ముగించి వేడి నిట్టూర్పు విడిచాడు.

కాని నాకేం సంతృప్తి కలిగించలా! "మొదటు సీతమ్మ కథని మొదలెట్టి, చివరకు ఆ "పేర్ యొత్తలేదేమా? అని పురైతే తర్వాత 'సీతమ్మ సంగతి చెప్పలేదేం?' అని అడిగాడు.

"తర్వాత యేం జరిగిందో చెప్పడానికి ఇష్టం లేకనే మానేశాను. నాకు తరువాత తెలిసింది. ఆ రోజంతా వర్షానికి తడిసింది...పై నెచ్చు నిండు చూలాలు.... చలికి వణి బట్టి నడవలేక వంక ప్రక్కనే 'ముష్కిచెట్ల గుంపులో నిలుచుండటం... దాన్ని తప్పనిగా యింటికి దేర్చాలు... తరువాత మరి రెండు రోజులకు పోయి చూడగా ప్రసవించి.... పిల్లు... పుట్టాసింది'..... అని చెపుతూంటే నా 'రాధా' కంఠ మెంతో 'ఆర్ద్రజల' నిండి ధారా ప్రవాహంగా కన్నీళ్లు రాసాగినయ్! ఇంతలో ఆ తెల్లని మచ్చలు గల నల్లని అవు మా దాపుకు వచ్చింది. మా రాధా అప్రయత్నంగా రెండు చేతులెత్తి నమస్కరించి, "మా సీతమ్మ తల్లి" అన్న ఇలాగే ఉండేద" అని అన్నాడు. మా పులుల్లో గాక జంతుకోటిని సైతం ప్రేమించి నిలిగిన మా వాడి హృదయం మార్దవానికి నా హృదయంలోనే తోపోల్పోయాను. తర్వాత ఆ అవు వెనుకనే వేసుకూ మా నివాసానికి బయలుదేరాం...

న్యూఢిల్లీలోని కేన్నాట్ సర్కస్ ప్రాంతంలో ఒక సినిమాహాలు ముందు నిరుపేదలొకాయన ఒక బాబు ప్రత్యక్షమైంది.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల మూగసమావేశం ఇండియన్ నేషనల్ సర్కస్‌లో జరగనుండటంతో, ఆ సినిమాలో సాటుగానే ప్రత్యేకవర్గ రియాయితీకి అలో ఇంటూ ఫ్లడ్‌లైట్స్ నాన్ స్టాప్ ఇండియన్ ఫిల్మ్ ఇంటర్వెల్ నిర్మించింది ఆ ఫ్లడ్ లైట్ వెలుగులో ఆ పిల్లవాడు ఆ పిల్లవాడు ఆ పిల్లవాడు